# శుక్ల పక్షం

కథ


నిమ్మగడ్డ రాజేశ్వరరావు


విశాఖపట్నం.

డిశెంబరు నెల, పాడ్యమి రాత్రి.

ఎముకల్ని కొరికేసేలా చలి. ధారగా కురుస్తోంది మంచు.

నల్ల తోడేలు లాంటి నిశీధికి హడలి నగరమంతా ముడుచుకు పడుకుంది.

నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ మహారాణి పేటనుండి బయలుదేరింది బుల్లెట్.

బాధ్యతతో కార్యోన్ముఖుడైనట్లు తదేకంగా నడుపుతోన్నాడు విష్ణు. తారుణ్యపు అందాలను సంతరించుకున్న శరీరం, స్నిగ్ధవంతమైన ముఖము, పొడవైన నల్లని జుత్తుతో ఎవరినైనా మరులు గొలపగల అందం ఆమెది. ఆమె విమల.

'ఆవారాల కోసం మలినమైన శరీరం ... కాసులకోసం మలినమైతే తప్పా??'

'విగురించాల్సిన జీవితం శిథిలమవుతోం. టే... విలువల కోసం పెనుగులాడటం ఒప్పా??'

'ఈ సమాజం!' ఈ సంఘం!! ఈ విలువలు!!!'

స్త్రీ శీలాన్ని రక్షిస్తాయా? స్త్రీ జీవితాన్ని నిలుపుతాయా?

ఆమెలో ఒకటే కోర్కె... ఒకటే కాంక్ష... ఒకటే తపన... తను ఓడినా, గెలిచినా ఫరవాలేదు. కాని తన తల్లిదండ్రులకు మాత్రం బరువు కాకూడదు.

మరి ఆమె జీవితం ఎలాంటి మలుపు తిరుగనుందో!

ఇంతలో ద్వారకానగర్ లోని ఓ చిన్న ఇంటి ముందాగింది బుల్లెట్. యాంత్రికంగా దిగి నిల్చుంది విమల.

బండి స్టాండువేసి గది తాళం తీసాడు విష్ణు.

గదిలోకి మౌనంగా నడిచింది.

ఒకేగది... చక్కగా సర్దిన బెడ్... ఒక నిలువుటద్దం.

ఇవే ఆ గదిలోని హంగులు.

గదిని, బెడ్ని కలియచూసిన విమల పెదవులపై ఒక జీవంలేని నవ్వు కదిలి మాయమైంది.

నిర్వికారంగా బెడ్పై వాలి ఎటో చూస్తోంది విమల.

బుల్లెట్ కిట్లోంచి ఒక కేరీబాగ్ తెచ్చాడు విష్ణు.

మూడు గ్లాసుల్లో బాటిల్లోని నీళ్ళు పోసి మంచం కిందపెట్టి కేరీ బాగు విమలకు ఇచ్చాడు.

"ఏంటది?" ప్రాణం లేని దేహం చేసిన శబ్దంలా ఉంది.

"స్కర్ట్ అండ్ బ్లౌజ్" పొడిగా చెప్పాడు విష్ణు.

"ఎందుకు?"

"ఇపుడు నువ్వు వేసుకోవాలి...... నేను వెళ్తున్నాను" గిరుక్కున గది బయటకు వచ్చాడు.

బుల్లెట్ స్టార్టయి వెళ్ళిన శబ్దం... గది తలుపులు వేసుకుంది విమల.

ఆ డ్రెస్ వేసుకొని అద్దం ముందు నిల్చుని తనను తాను చూసుకుంది. తన రూపం తనకే జుగుప్సగా... తన శరీరం తనకే అసహ్యంగా అనిపిస్తోంది.

ఒక వెచ్చని నిట్టూర్పు "బుస్"మంటూ బయటకు వచ్చింది.

"మోడర్నిటీ... నవీన యుగం...' గుసగుసగా అనుకుంది.

గది ముందు బుల్లెట్ ఆగిన శబ్దం. కొన్ని సెకన్లలో కాలింగు బెల్ నుండి రెండు షార్ట్ బీప్స్ వచ్చాయి.

గదిలో లైటు ఆరిపోయింది... తలుపు తెరుచుకుంది.

చీకట్లో చెయ్యి ముందుకు చాచింది విమల. ఒక వ్యక్తి శరీరం తగిలింది. ఇద్దరి చేతులు కలుసుకున్నాయి.

విమల ఒళ్ళు జలదరించింది. ఆ వ్యక్తిలో విద్యుత్ కదిలింది.

అతన్ని లోపలకు తీసి గది తలుపు మూసింది.

చీకట్లోనే నడిపించుకొని తీసుకెళ్ళి మంచంపై కూర్చోబెట్టింది.

కూర్చున్న వెంటనే నెమ్మదిగా గిల్లింది.

వెంటనే జేబులోని నోట్లకట్ట తీసి ఇచ్చాడు ఆ వ్యక్తి.

అది దిండుకింద పెట్టి, నీళ్ళ గ్లాసు అందించి, తను మంచంపై వాలింది ప్రాణం తీసేసిన శరీరంలా... నవనాడులు పెకిలించబడ్డ ఎముకల కుప్పలా... పంచ ప్రాణాలు ఎగిరిపోయిన మాంసపు ముద్దలా...

ఆ వ్యక్తిలో కోరిక పరుగులు తీస్తోంది. కాంక్ష ఉరకలు వేస్తోంది. మానవ రక్తానికి అలవాటు పడ్డ పులిలా 'విజృంభించాడు... 'పు... రు... ష... డు'.

చీకట్లో ఐదు నిమిషాలు విషాదంతో ముందుకు నడిచాయి.

ఆ వ్యక్తి కూర్చున్నాడు.

విమల కాస్త వంగి నీళ్ళ గ్లాసు అందించింది.

మంచంపై కూలిపోయింది... వ్యక్తిలో తాపం విరుచుకు పడింది.

నరో పంజాకు గురైంది విమల.

ఇంకో నాలుగు నిమిషాలు నడిచాయి నిప్పుహోయంగా.

అతను కూర్చున్నాడు... నీళ్ళ గ్లాసు ఇచ్చింది.

మరోసారి విజృంభణ మొదలైంది... ఆ మాంసపు ముద్దలో ఎక్కడో మూలల్లో మిగిలిపోయిన రక్తాన్ని పీల్చుకోడానికి అన్నట్లు ఇంకో మూడు నిమిషాలు కృంగిపోయాయి.

అతని చెయ్యి పట్టుకొని గది బయటకు తీసుకు వచ్చి తలుపులు మూసేసుకుంది. లోపలి నుండి బయటి లైటు వేసింది.

ఒక్కసారిగా అతని కళ్ళు జిగేల్మన్నాయి. అగ్ని శిఖలు కళ్ళు మట్టూ మండుతున్నట్లుంది.

స్వర్గం నుండి నరకానికి నెట్టేయబడ్డ అనుభూతి. అనంత ఆనంద హార్మ్యాల నుండి అగాధపు లోయల్లోకి తోసేయబడిన అనుభవా

నికి లోనయినాడు.

బుల్లెట్ స్టార్టయి వెళుతోన్న శబ్దం... గది బయట లైటు ఆరిపోవడం, లోపల వెలగడం, విమల చీరలోకి మారడం క్షణాల్లో జరిగి పోయాయి.

మోకాళ్ళలో తలవంచుకొని శోకదేవతలా కూర్చుంది.

గదిలో... వీధిలో... అంతా నిశ్శబ్దం.

ఆమె మనసులో ఆలోచనల ఆటుపోట్లు... గుండెల్లో విషాదపు ఉప్పెన... కళ్ళల్లో కన్నీటి వరద.

కొన్ని క్షణాలు భారంగా గడిచాయి.

కాలింగు బెల్ నుండి ఒక లాంగు బీప్ వచ్చింది.

పరుపు కింద కాళ్ళ వైపు పెట్టి తలుపు తెరిచింది.

లోపలికి వచ్చి దిండు కింద నున్న నోట్లకట్ట తీసి జేబులో కుక్కుకున్నాడు విష్ణు. ఖాళీ వాటరు బాటిలు పట్టుకొని 'పద' అన్నాడు.

విమల నీరసంగా బయటకు నడిచింది.

గది తాళం వేసి విష్ణూ బయటకు వచ్చాడు.

బుల్లెట్ మహారాణి పేట వైపు వెళ్ళి పోయింది.

పాడ్యమి రాత్రి గడిచింది. విదియ ప్రవేశించింది. రాత్రి కూడా అయ్యింది. నగరం చిక్కటి చీకట్లో నిద్రపోతోంది ఆదమరచి.

ద్వారకానగర్‌లోని ఆ గది ముందు ఆగింది బుల్లెట్.

విమల, విష్ణు గదిలోకి వెళ్ళారు.

గ్లాసుల్లో నీళ్ళు నింపి ''వెళుతున్నాను'' అని చెప్పి వెళ్ళిపోయాడు.

విమల చీరలోంచి స్కర్ట్‌లోకి మారింది ఓ మరబొమ్మలా. బుల్లెట్టు ఆగిన శబ్దం కాలింగు బెల్లు నుండి రెండు షార్టు బీప్పు వచ్చాయి. వెలుతురు తరిమేయబడి చీకటి ఆహ్వానించబడింది.

ఆకలిగొన్న పులిలా గదిలో అడుగు పెట్టాడు అతను.

అంతా మామూలుగా జరిగిపోతోంది.

విమలలో అసహ్యం పెరుగుతోంది.

నోట్లకట్ట దిండు కింద నలుగుతోంది.

ఆ వ్యక్తిలో తాపం తీరుతోంది.

మూడు నీళ్ళ గ్లాసులు ఖాళీ అయ్యాయి. గది బయటలైటు వెలిగింది. బుల్లెట్టు కదిలింది నెమ్మదిగా.

బయట చీకటి... గదిలో వెలుతురు.



స్కర్ట్ లోంచి చీరలోకి వచ్చింది విమల.

బుల్లెట్టు వచ్చి ఆగింది.

రెండు షార్టు బీప్పు...

తలుపులు తెరుచుకున్నాయి.

దిండు కింద డబ్బు జేబులో పెట్టుకుంటూ ''పద'' అన్నాడు విష్ణు. ఓ నలిగిన కుసుమం బయటకు కదిలింది యాంత్రికంగా.

మహారాణి పేట వైపు చిటపటలాడుతూ నడుస్తోంది బుల్లెట్టు.

తదియ...

చవితి...

పంచమి...

ఇలా తిథులు మారుతున్నాయి. నోట్ల కట్టలూ చేతులు మారుతున్నాయి.

చీకటి భూతాన్ని జయించడానికి ప్రయాస పడుతోంది జాబిల్లి. కొంచెం కొంచెంగా జయిస్తున్నట్లు వెలుగు నింపుకుంటోంది అనంజనము.

పున్నమి వెన్నెల కోసం ఎదురు చూస్తోంది కైరవి ఆశతో.

అకల్క విజయకేతనం ఎగుర వేయడానికేమో.

చతుర్దశి రాత్రి కూడా గడిచిపోయింది.

అహర్నిశలు పిచ్చిగా మండుతోన్నాడు పైన.

మహారాణిపేట ఎప్పటిలా సందడిగానే ఉంది.

ఆ ఇంట్లో భయంకరమైన నిశ్శబ్దం నెలకొంది.

విష్ణు తలుపుతట్టబోయాడు. దగ్గరగా వేసి ఉండటం వలన తలుపులు తెరచుకొన్నాయి.

ఎప్పటిలా విమల కనపడలేదు. విష్ణు భృకుటి ముడిపడింది.

''విమలా! విమలా!! సమాధానం లేదు. ఇల్లు మూగబోయినట్లుంది. తన అరుపుల ప్రతిధ్వని తప్ప వేరే ఏ శబ్దమూ లేదు.

విష్ణుకు కంగారుగా ఉంది... ముఖం చెమటలు పట్టింది. మనసేదో కీడును శంకిస్తోంది.

పరుగు పరుగున రెండు గదులూ వెదికాడు... విమల లేదు.

''విమలా! విమలా!!''

''....''

కిచన్‌లో కూడా లేదు. బాత్‌రూంవైపు పరుగెత్తాడు. అక్కడి దృశ్యం చూసి "విమలా!" వెర్రిగా అరిచాడు విష్ణు.

నేలపై చలనరహితంగా పడివుంది విమల.

"విమలా!? విమలా!?" విలవిల్లాడిపోతున్నాడు.

కాళ్ళు, చేతులూ మంచు గడ్డల్లా ఉన్నాయి.

విష్ణులో ఆదుర్దా... భయం పోటీ పడుతున్నాయి.

మనసు పొరల్లో ఏదో సంఘర్షణ. కాళ్ళు, చేతులు వణుకుతొన్నాయి. చలనం లేని విమలను తీసుకొచ్చి ఇంట్లో పడుకోబెట్టాడు. పరుగెత్తుకెళ్ళి, వీధిలోనున్న డాక్టరును వెంట బెట్టుకొచ్చాడు.

డాక్టరు వచ్చి తనిఖీచేసి ఇంజక్షనిచ్చాడు.

కొంతసేపటికి విమల నెమ్మది నెమ్మదిగా కళ్ళు విప్పింది. ఆమెకు చాలా నీరసంగా ఉంది. ఒంట్లోని రక్తమంతా పీల్చేయబడినట్లుంది.

"కంగ్రాట్యులేషన్స్! ఈమె తల్లి కాబోతోంది" చెప్పాడు డాక్టరు.

విష్ణు కళ్ళు ఆనందంతో మెరిసాయి. సంతోషం, ఆశ్చర్యం కలగలిసిన తియ్యని బాధేదో మనసు పొరల్లో మెలి తిరుగుతోంది. గొంతు అమితానందంతో ముప్పిరిగొంది.

విమల మాత్రం నిర్వికారంగా చూస్తోంది. ఆమెలో ఏదో బాధ, ఆలోచన... కళ్ళల్లో వ్యక్తమవుతోంది ఏదో వెలితి. ఆమెలో మాతృత్వపు అనుభూతి ఛాయలే కనపడటం లేదు.

ఆమెనే చూస్తోన్న విష్ణు తన్మయత్వంలో ... పరవశత్వంలో తేలి మునుగుతోన్నాడు. కళ్ళల్లో ఆనందం బొట్లు బొట్లుగా జారిపడుతోంది.

ఆ ఇద్దర్నీ... చలనం లేని శిలల్లా ఉన్న ఆ ఇద్దర్నీ వింతగా చూస్తోన్నాడు డాక్టరు.

"వెల్! ఈ మందులు వాడండి. మళ్ళీ రేపు వచ్చి చూస్తాను. అఫ్‌కోర్స్! షి ఈజ్ పెర్ఫెక్ట్లీ ఆల్ రైట్" అని చెప్పి వెళ్ళిపోయాడు డాక్టరు.

ఆలోచనల్ల రెండు అంచులనూ స్పృశిస్తోంది విమల మనసు. గుండెల్లో అలజడి.... మనసులో సంఘర్షణ.

'సజ్యోత్స్నలో' దివ్యంగా వెలిగిపోతోన్న



ఒక రైల్వే బోగీలో టి.సి. వచ్చి అందరి టికెట్లు చెక్ చేస్తున్నాడు. ఓ టికెట్ కొనని ప్రయాణికుడు టి.సి. దగ్గరకి వెళ్ళి తెలివిగా ఇలా అడిగాడు.

"ఎక్స్‌క్యూజ్ మీ సార్!... మీ దగ్గర ఎగ్‌స్ట్రాగా టికెట్లు ఏమైనా వుంటే ఇస్తారా!... నాకు టికెట్లు స్టేషన్లో దొరకలేదు.

— సాయిగంగాధర్ నామూర్తి, విజయవాడ.

'చలువజ్యోతి' అందాల మత్తులో జోగుతోంది నగరం.

ఎప్పటిలా మహారాణిపేట నుండి బుల్లెట్ బయలుదేరింది ద్వారకా నగర్ వైపు.

విమల మెదడు మట్టూ ఆలోచనలు ముసురుకొన్నాయి.

గుండెల్లో రంపపుకోత... మనసు పొరల్లో కల్లోలం... గొంతు నరాల్లో దుఃఖపు దారలు గడ్డకట్టుకుపోతోన్నాయి. జీవితంపై విరక్తి... బతకాలన్న ఆశ... తనలో పెరుగుతోన్న మరో ప్రాణిని భరించాలా? వద్దా? అన్న మీమాంస.

మూగగా రోదిస్తోంది బాధాతప్తయై.

బుల్లెట్ ఆగింది. ఇద్దరూ గదిలోకి వెళ్ళారు.

ఈ రోజు వాటరు బాటిల్‌తోపాటు ఓ బ్రీఫ్ కేసు కూడా తీసుకొచ్చి విమల చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు విష్ణు.

ఆమె కళ్ళల్లో నీరు ఎండిపోయింది. ఏడిస్తే రక్తం కారేలా ఎర్రగా ఉన్నాయి కళ్ళు.

మంచానికి అడ్డంగా పడి వెక్కి వెక్కి ఏడుస్తోంది. గది కూడా రోదిస్తున్నట్లు నిశ్శబ్దంగా ఉంది.

ఎక్కడో తీతువు అరుస్తోంది.

బుల్లెట్టు ఆగింది... రెండు షార్టు బీపు వినిపించాయి.

కళ్ళు తుడుచుకొని తలుపు తెరిచింది విమల.

తల వంచుకొని తలుపు వద్ద నిల్చున్న అతను గదిలో లైటు ఆరక పోవడంతో ఆశ్చర్యపోతున్నాడు.

"వి...మ...లా!. నువ్వా!" కొంచెం తేరుకొని ఎలాగో అనగలిగాడు.

"అవును. నేనే" స్థిరంగా చెప్పింది విమల.

"అంటె... గత...!"

"అవును గత పక్షం రోజులుగా నేనే, నాతోపాటు మీరే" తడబాటు లేకుండా చెప్పింది.

"అయితే! నువ్వు మీ కన్న వారింటికి?"

"లేదు! వెళ్ళలేదు."

"మరి...? ఇలా ఎందుకు...?"

"మీకివ్వాల్సిన కట్నండబ్బు ఇచ్చేశక్తి మా నాన్నగారికి లేదు. అది తెలిసిన నేను వాళ్ళను అడగలేక... మీ బాధ భరించలేక రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోబోయాను."

"ఆ!!"

"అవును. అపుడు మీ చిన్న నాటి స్నేహితుడు, మీ హెడ్ కానిస్టేబులు అయిన విష్ణుగారు నన్ను చావనివ్వలేదు."

"విష్ణు! వాడికి నువ్వు నా భార్యవని తెలుసా?"

"ఆ! తెలిసిందారోజేనండి."

యస్.ఐ. "ప్రతాప్‌గారు"— అంటూ గదిలోకి వచ్చాడు విష్ణు.

"ఒరే విష్ణు! నువ్వా!"

"అవునురా నేను. నేనాడించిన నాటకమేరా ఇది."

ప్రతాప్‌కు పిచ్చి పట్టినట్లైంది. కళ్ళు బైర్లు కమ్ముతోన్నాయి.

"చూడండి బావగారు!"

"ఆ! బావగారా!"

అవును. విమల నాకు చెల్లెలు లాంటిది. మా విమలకు ఇస్తామన్న కట్నం ఇదుగో. అయిదువేల రూపాయల వడ్డీతో మొత్తం ముప్ఫయి వేలు—తీసుకోండి. ఈ డబ్బు కోసం మీ భార్యను ఇంటి నుండి పంపేసారు. అదే డబ్బిచ్చి సుఖాలు కొనుక్కోడానికి ఆత్రుతు చూస్తున్నారు. మీ సంస్కారానికి జోహార్లు" అంటూ బ్రీఫ్‌కేస్ తెరిచాడు.

ప్రతాప్ కళ్ళు జిగేల్మన్నాయి. అందులో దొంతర్లుగా ఉన్న నోట్ల కట్టలు విమల చేతిలో తను పెట్టినవే.

"విమలా! నన్ను క్షమించగలవా!" అంటూ ఆమె కాళ్ళపై పడి బావురుమన్నాడు ప్రతాప్.

విమల కళ్ళు కన్నీటి కుండలైనాయి... మనసు కరిగి ముద్దయిపోయింది.

ఇద్దరూ ఒకరి చేతుల్లో ఒకరు ఒదిగి పోయారు.

*